

ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు సస్పెన్షన్?!

డిఎంఇ నుంచి ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ మహేందర్‌రెడ్డి సస్పెన్షన్ గురయ్యారు. గురువారం డిఎంఇ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రికి చెందిన ఇద్దరు పీజీ విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించిన ఆర్టిఫిషియల్ బయోమెట్రిక్ నమోదుపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై సర్వజనాస్పత్రి యంత్రాంగం చేపట్టిన విచారణలో వాస్తవమని తేలడంతో చర్యలు తీసుకున్నట్లు సమాచారం. దీనిపై సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకున్న సంగతి వాస్తవమేనని, డిఎంఇ నుంచి ఉత్తర్వులు అందాయని పేర్కొనడం గమనార్హం.

'ఉపాధి'కి నీడ కరువు!

మండుటెండల్లో కూలీలు మలమల
మెడికల్ కిట్స్, తాగునీటికీ నోచని వైనం
టెంట్ల ఏర్పాటులోనూ డ్వామా వైఫల్యం

జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు నీడకరువైంది. ఈ ఏడాది ఏప్రిల్, మే మాసాల్లో 42 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో కూలీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉదయం తొమ్మిది గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్న నేపథ్యంలో డ్వామా యంత్రాంగం కనీస సదుపాయాల్ని ఏర్పాటు చేయకుండా ఉపాధి కూలీల సంరక్షణను గాలికొదిలేసింది. యుపిఎ హయాంలో వామపక్షాల చొరవ కారణంగా అమల్లోకి వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి సర్కారు దశల వారీగా నిర్వీర్యం చేసే ప్రయత్నాలను వేగవంతం చేస్తోంది. సదుపాయాల కల్పన దగ్గర నుంచి కూలీలకు పని దినాల తగ్గింపు దశల వరకు క్రమేణా నిర్వీర్యం చేస్తోంది. ఈనేపథ్యంలో ప్రజాశక్తి బృందం గురువారం ఒంటిమిట్ట మండలంలో పర్యటించింది. ఉపాధి పనుల క్షేత్ర స్థాయి పరిశీలనలో టెంట్లు, మెడికల్ కిట్స్, తాగునీటి వంటి కనీస సదుపాయాలను కల్పించడంలో చోటుచేసుకున్న నిర్లక్ష్యం విస్మయాన్ని కలిగించింది.



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ఉపాధి కూలీలు కనీస వసతులకు నోచుకోలేదు. ఉపాధి హామీ చట్ట నిబంధనల మేరకు పని ప్రదేశాల్లో కూలీలకు టెంట్లు, తాగునీరు, మెడికల్ కిట్స్ వంటి సదు పాయాల్ని అందుబాటులో ఉంచాలి. పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి సర్కారు ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్ కేటాయింపుల దగ్గర నుంచి నిర్వీర్యం చేస్తూ వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సాఫ్ట్‌వేర్ పరిధిలోని ఉపాధి హామీ పనుల వ్యవహారాన్ని తాజాగా ఎన్ఎంఎస్ సాఫ్ట్ వేర్‌లోకి మార్చింది. ఉపాధి హామీ కూలీల కనీస సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం దగ్గర నుంచి టెంట్లను ఏర్పాటు చేయడంలో జాగ్రత్తలు తీసుకోక పోవడం, తాగునీటి సదుపాయాలను కల్పించక పోవడం, మెడికల్‌కిట్స్‌ను అందుబాటులో ఉంచక పోవడం, సకాలంలో వేతనాలు పడకపోవడం, పని డిమాండ్ చేసిన కూలీల పని దినాల తెగ్గోత వంటి సమస్యలను సృష్టించి నిర్వీర్యం చేస్తోందని కూలీలు వాపోతుండడం ఆందోళన కలిగిస్తోంది.

లక్ష మంది హాజరు సరే

జిల్లాలో గురువారం 1.09 లక్షల మంది ఉపాధి పనులకు హాజరయ్యారు. ఈ ఏడాదిలో అత్యధిక మంది హాజరు ఇదే కావడం గమనార్హం. జిల్లాలో 2,40,983 జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇందులో 4,38,802 మంది ఉన్నారు. వీరిలో 1,95,363 మంది యాక్టివ్ కార్డు దారులు ఉన్నారు. ఇందులో 3,34,508 మంది యాక్టివ్ కూలీలు ఉన్నారు. వీరికి సంబంధించి 97,704 కుటుంబాలు ఉపా ధి పనులకు వచ్చిన జాబితాలో ఉన్నాయి. ఇందులో 1,47,048 మంది ఉపాధి పనులకు హాజరు జాబితాలో ఉన్నారు. గురువారం అత్యధికంగా లక్ష మంది హాజరుకు తగిన ఏర్పాట్లు చేయడంలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించడం విస్మయాన్ని కలిగించింది.

కనీస వసతులూ కరువే!

జిల్లా ఉపాధి హామీ యంత్రాంగం కూలీల సంరక్షణను గాలికి వదిలేసింది. ఒంటిమిట్ట మండలంలోని ఉపాధి హామీ పనుల ప్రదేశాలను ప్రజాశక్తి బృందం పరిశీలించింది. ఒంటిమిట్ట మండలం 13 పంచాయతీల్లోని 63 ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులకు 2,155 మంది పనులకు హాజరు తీరును, వసతులను గమనించింది. అత్యధికంగా రాచగుడిపల్లి, గంగపేరూరు, చింతరాజుపల్లి వంటి ప్రాంతాల్లో సుమారు 300 మంది వరకు హాజరయ్యారు. రాచగుడిపల్లి, ఒంటిమిట్ట పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల క్షేత్రస్థాయి పరిశీలనలో ఉపాధి హామీ నిబంధనల మేరకు ఏర్పాటు చేయాల్సిన నిబంధనలు అమలుకు నోచని వైనాన్ని గమనించింది. టెంట్లు, తాగునీరు, మెడికల్‌కిట్స్ వంటి కనీస వసతుల్లో ఏఒక్కటీ అమలుకు నోచుకోకపోవడం గమనార్హం.

సూర్యతాపం ధాటికి విలవిల

ఈ ఏడాది ఏప్రిల్, మే మాసాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడం తెలిసిందే. జిల్లాలో రెండ్రోజుల కిందటి నుంచి 42 డిగ్రీల నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే మూడ్రో జులపాటు జాగ్రత్తగా ఉండాలనే హెచ్చరికల నేపథ్యంలోనూ ఉపాధి కూలీల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించడం ఆందోళన కలిగిస్తోంది. ఒంటిమిట్ట రైల్వేస్టేషన్ ఎగువ భాగంలోని కొండ ప్రాంతంలోని ఉపాధి కూలీల పనుల్ని పరిశీలిస్తే ఎర్రటిఎండలో ఉ పనులు చేస్తున్న కూలీలకు ఎండబారి నుంచి కాపాడుకునేందుకు నీడనిచ్చే చిన్నపాటి చెట్టు కూడా లేకపోవడం గమనార్హం. మండు టెండల్లో పట్టుకున్న గడ్డపారలు, గంపలు కాలిపో తుండడంతో పట్టుకుని తవ్వలేక, ఎండవేడిమిని తాళలేక కూలీలు విలవిలలాడుతున్న దృశ్యం కనిపించింది.

తాగునీరూ కరువే!

తాను ఇంటి దగ్గర నుంచి తెచ్చుకుంటున్న బాటిల్ నీళ్లనే తాగుతున్నా. బాటిల్ నీళ్లు అయితేపోతే ఇంటికి వెళ్లే వరకు ఆగాల్సిందే. ఇక్కడ ఎటువంటి సదుపాయమూ లేదు. సమీపంలోనూ నీళ్లు దొరికే అవకాశం లేదు.

- పుల్లయ్య, ఉపాధి కూలీ, రాచగుడిపల్లి, ఒంటిమిట్ట.

టెంట్లు ఏర్పాటు చేస్తాం

ఉపాధి ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ఎండ వేడిమి అధికంగా ఉంటున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని పేర్కొనడం గమనార్హం.

- శివశంకర్‌రెడ్డి, ఎపిఒ, ఒంటిమిట్ట.

టెంట్లు ఏర్పాటు చేయకపోతే ఆందోళన

ఉపాధి ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయకపోతే ఆందోళన చేపడతాం. 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం కూలీల ప్రాణాల గురించి ఆలోచించకపోవడం దారుణం.

- కె.నరసయ్య, మండల కార్యదర్శి, వ్య.కా.స, ఒంటిమిట్ట.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - బద్వేలు

గోపవరం మండలం పరిధిలోని పిపి కుంటలోని సోమశిల ముంపు వాసులకు స్థానికంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, బి.అన్వేష్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం బద్వేలు ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గోపవరం మండల పరిధిలోని శ్రీనివాసపురం, సంఘ సముద్రం, బేతాయపల్లె, బెడుసుపల్లె గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్‌డిఒ పేదలకు ఆమోదయోగ్యమైన, అనుకూలమైన ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. జగనన్న ఇళ్ల స్థలాలు పిపికుంట పరిధిలో ఇవ్వకపోవడం వల్లనే పేదలు భూ పోరాటం చేపట్టారన్నారు. పిపి కుంట హైవే రోడ్ల విస్తరణలో నష్టపోతున్న బాధితులకు అక్కడే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమశిల నిర్వాసితులు ఏళ్ల తరబడి ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. పేద కు ఇళ్ల స్థలాలు అడిగితేచర్చల పేరుతో పిలిపించి సంఘం నాయకుల పైన కేసులు పెట్టడం ఆర్‌డిఒ తన స్థాయిని దిగజార్చుకోవడమేనన్నారు. బద్వేల్, గోపవరం మండలాలలో ప్రభుత్వ భూములు స్థలాలు కోట్ల రూపాయలు విలువైన స్థలాలను భూ కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నా ఆర్‌డిఒ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్థలం కోసం వెళితే ఆగమేఘాలతో పోలీసులు రెవెన్యూ యంత్రాంగం వచ్చి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, కేసులు నమోదు చేస్తున్నాంని వాపోయారు. ఆర్‌డిఒ అవినీతి చిట్టాను బట్టబయలు చేస్తామన్నారు. ఈనెల 29న పిపి కుంట పరిధిలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. అనంతరం బద్వేల్ ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి. వెంకటేష్, భూపోరాట సాధన మండల నాయకులు ఖాదర్ బాషా, ఖాదరయ్య, పెంచలయ్య, స్థానిక నాయకులు చాంద్ బాషా, రమణయ్య, గిలక రాజు, కాకర్ల భాష, మహబూ పాల్గొన్నారు.



ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ముంపు వాసులు

బిజెపి ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్

మహిళ రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషన్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. గురువారం పాత బస్టాండ్‌లో సిఐటియు, ఐద్వా, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో 25 రోజులుగా క్రీడాకారిణులు ఆందోళన చేస్తున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ఎంపీని అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. క్రీడాకారులకు మద్దతుగా దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి చెప్పేదొకటి చేసేది మరొకటిని విమర్శించారు. మహిళలకు రక్షణ కల్పించలేని బిజెపి ప్రభుత్వం పాలించేందుకు అర్హత లేదని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఐ. ఎన్. సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కామేశ్వరమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు పాపిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ నాయక్, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, రెడ్డి, సునీల్, రాజా, మల్లీ, మల్లయ్య, రిమ్స్ పవన్, తిరుపతి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** క్రీడాకారులని లైంగికంగా వేధిస్తున్న రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, బిజెపి ఎంపీచరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో 25 రోజులుగా మహిళా రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని వాపోయారు భవిష్యత్తులో క్రీడాకారులకు మద్దతుగా నిర్వహించే ఆందోళనలకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయ్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తులసిశ్వర్, సుభాష్, సతీష్, నాయకులు నరేంద్ర పాల్గొన్నారు.



కడప : పాతబస్టాండ్ వద్ద ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం : మేడా

ప్రజాశక్తి-ఒంటిమిట్ట



మాట్లాడుతున్న మేడా మల్లికార్జునరెడ్డి

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని అత్యధిక శాసన సభ స్థానాలు గొలుపొంది నారా చంద్రబాబునాయుడుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అందరం కలిసి ప్రతి గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ముందస్తుకు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం తమకు లేదని పేర్కొన్నారు. ఐదేళ్లు పూర్తి కాలం ప్రజలకు సేవ చేసిన తరువాతే సాధారణ ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ఆయనకు తగదని హితవు పలికారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి : టిడిపి

ఒంటిమిట్ట : టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆదేశాల మేరకు మండలంలోని గొప్పల్లి, పెన్నపేరూరు పంచాయతీల్లో గురువారం ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి పాలనలో ప్రజలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి నిలిచిపోయిందని, ఇసుక, మట్టి మాఫియా అధికమయ్యాయని వాపోయారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు గజ్జల నరసింహారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలిరాయుడు, బూత్ కమిటీ కన్వీనర్ తుమ్మలకుంట ఈశ్వరయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు రామసుబ్బయ్య గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్. నరసింహులు వీరాంజనేయరెడ్డి, కొత్తపల్లి ఆంజనేయులు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ షఫీ చింత గింజల సుబ్రహ్మణ్యం, లక్ష్మినారాయణ, చిన్నారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో జెసి తనిఖీలు

పెండ్లిమర్రి : స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం జెసి గణేష్‌కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. అనంతరం స్పందన కార్యక్రమంలో రైతులు ప్రజల నుంచి వస్తున్న అర్జీల గురించి తహశీల్దార్ ఉదయ భాస్కర్ రాజును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, ఎంపిడిఒ అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

స్పందనలో వినతులు స్వీకరణ

పెండ్లిమర్రి :మండలంలోని మాచనూరు గ్రామ సచివాలయంలో గురువారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ ఉదయ భాస్కర్‌రాజు, ఎంపిడిఒ అల్తాఫ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించామని, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలోపరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు.

కెఎస్ఆర్ఎం కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ మృతి

కడప అర్బన్ : నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఎస్.రెడ్డి (87) మృతి చెందారని కళాశాల ఎండి డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి తెలిపారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు.

నేడు ప్రయివేట్ డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆత్మీయ సమావేశం

కడప అర్బన్ : గ్రేటర్ రాయలసీమ ప్రయివేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ ఆత్మీయ సమావేశం శుక్రవారం హోటల్ హరితలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.మదన్ మోహన్ రెడ్డి, జి.వెంకట శ్రీను తెలిపారు. గురువారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం ఉదయం 10 గంటలకు నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుంచి హరిత టూరిజం హోటల్ వరకు ర్యాలీ, అనంతరం రాయలసీమలోని 5 జిల్లాలు అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 500 మంది ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర సలహాదారు జి. సుబ్బారెడ్డి, నాయకులు సంజీవ్ రెడ్డి, సురేష్, పలు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను గురువారం పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ శ్రీనాథ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. కమిషనర్ ఛాంబర్‌లో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లతో పురపాలకలో నీటి సరఫరా, వీధి లైట్ల నిర్వహణ, భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలకు రోజూ నీటి సరఫరా చేయాలన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

జెవివి సమ్మర్ క్యాంప్‌లో కథలు

కడప అర్బన్ : రవీంద్ర నగర్‌లో జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో యోగా, హ్యాండ్ రైటింగ్, పాటలతో పాటు ప్రత్యేకించి కథలు వినిపించారు. కథలు వినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, సృజనాత్మకత అలబడుతుందని, ఊహాశక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మంచి కవులుగా, కళాకారులుగా మేధావులుగా ఎదిగే దానికి అవకాశం ఉందని వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఏడీ దేవదత్తం, గౌరీశంకర్, చంద్రకళ పాల్గొన్నారు.

రేపు రాష్ట్ర స్థాయి బండలాడుగు పోటీలు

కాశినాయన : మండల కేంద్రమైన నరసాపురంలో ఆర్మీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. పోలేరమ్మ తిరుణాల సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేశామని , గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ. 75 వేలు, తృతీయ బహుమతి రూ. 50 వేలు, నాల్గో బహుమతి రూ. 40 వేలు, ఐదవ బహుమతి రూ. 30 వేలు, ఆరో బహుమతి రూ. 20 వేల చొప్పున అందజేస్తామని చెప్పారు. తిరుణాలకు వచ్చే భక్తులందరికీ చల్లని మజ్జిగను శెట్టి రామచంద్రయ్య కుమారుడు శ్రీనివాస రాయల్ ఏర్పాటు చేశారు రాష్ట్రంలోని ఎక్కడినుండైనా ఎద్దులు పాల్గొనవచ్చు అని వారు తెలిపారు సాయంత్రం నరసాపురం వారిచే కోలాటం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

లోకేష్‌ను కలిసిన జియావుద్దీన్

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం నంద్యాల జిల్లాలోని కానల గ్రామంలో నారా లోకేష్‌ని తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దిన్ కలిశారు. యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



నారా లోకేష్‌తో జియావుద్దీన్


విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

విద్యుత్ సమస్యలను తక్షణం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వి ఎస్ఇ ఎస్. రమణ తెలిపారు. గురువారం స్థానిక విద్యుత్ భవన్ నుంచి 'డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా కడప, కాజీపేట, కొండాపురం, పోరుమామిళ్ల, చింత కొమ్మదిన్నె, చాపాడు, కొండాపురం, పెద్దముడియం, బద్వేలు తదితర ప్రాంతాల నుంచి విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను తెలిపారని చెప్పారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ వ్యవసాయ కనెక్షన్లు, విద్యుత్ లైన్లు, కరెంటు స్తంభాలు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ఇతర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ ఎన్. చక్రవర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పి. సుబ్రహ్మణ్యం, జీ.వి. సుబ్బారావు, ఏఈ నీరజ, జెఇ లావణ్య పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ వైస్‌చైర్మన్‌గా అమీర్‌బాష

ప్రజాశక్తి - కడప



నియామకపత్రం అందజేస్తున్న విష్ణుప్రీతంరెడ్డి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ వైస్ చైర్మన్‌గా కడపకు చెందిన షేక్ అమీర్‌బాష నియమితులయ్యారు. ఆ మేరకు గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతం రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అమీర్ బాష మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా తన ఏకైక లక్ష్యం రాహుల్ గాంధీని 2024లో ప్రధానమంత్రిని చేయడమే అని చెప్పారు. రాష్ట్రంలో, జిల్లాలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు యువతను కలుపుకొని తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు దాసరి శివశంకర్, యువజన కాంగ్రెస్ ఆర్టిఐ సెల్ నాయకులు మస్తాన్, అవినాష్, అనిల్, వంశి, రాజేష్, పండు పాల్గొన్నారు.

31 నుంచి ఓపెన్ మెగా వాలీబాల్ టోర్నమెంట్

కడప : ఈనెల 31 నుంచి జూన్ 1 వరకు ఎర్రముక్కపల్లిలోని గాంధీ నగర్ స్కూల్‌లో 'పోచం రెడ్డి నరేన్ రామానుజులరెడ్డి ఓపెన్ మెగా వాలీబాల్ టోర్నమెంట్' నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ 21వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి మోతుకూరు సుబ్బరాయుడు తెలిపారు. గురువారం టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను వైసిపి జిల్లా కార్యాలయంలో మోత్కూరు సుబ్బరాయుడుతోపాటు వైసిపి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కడప నగరంలోని ఎర్రముక్కపల్లిలో గాంధీ నగర్ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7995623353, 7075480398, 9393611023, 9849844933, 9052744455లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఐస్ క్రీమ్ రవి, సుదర్శన్ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, గుత్తిరెడ్డి శ్రీనివాసులు, కొత్త ఉదయ్ కుమార్,సీఆర్ఐ సునీల్ జయంత్ పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

పోరుమామిళ్ల టౌన్ : అన్నదానం గొప్పదని శ్రీజ్ఞాన సరస్వతిదేవి ఛారిటబుల్ ట్రస్ట్ సర్పంచ్ యనమల శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన కొరివి రామమోహన్‌రెడ్డి కుమార్తె కొరివి జోశ్వికరెడ్డి 6వ పుట్టినరోజు సందర్భంగా గురువారం బాలమ్మ సత్రంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఫంక్షన్‌లలో మిగిలిన ఆహారం ఉన్న 9010526926 కాల్ చేస్తే వృధా కాకుండా అనాథల ఆకలి తీర్చవచ్చని చెప్పారు.

జిల్లాలో ఉపాధి అవకాశాలకు కొదవలేదు : ఎంపీ

కడపఅర్బన్ : కొప్పర్తి పారి శ్రామిక వాడలో నూతన పరిశ్రమల ఆవిర్భావంతో పాటు ఉత్పత్తులు కూడా ప్రారంభం అయ్యాయని, జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవ లేదని కడప పార్లమె ంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొప్పర్తి లోని 540 ఎకరాల్లో ఏర్పాటైన వైఎస్ఆర్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ లో వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఎంసిలో రెండు లక్షల చదరపు అడుగుల్లో ఏపీఐఐసి వారు నిర్మించిన షెడ్లలో 'డిక్సన్ కంపెనీ' సంస్థ ఇటీవలే ప్రారంభించిన సీసీ కెమెరాల ఉత్పత్తులను ఎంపీ, కలెక్టర్లు పరిశీలించారు. సీసీ కెమెరాల నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దు తున్నారన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పురోగతితో రాష్ట్ర ముఖ్యమంత్రి కల త్వరలోనే సాకారం కానుదన్నారు. కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, ఏపి ఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, సికే దిన్నే తహసీల్దార్ గంగయ్య పాల్గొన్నారు.

నేడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ

కడప అర్బన్ : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, స్వాతంత్ర సమరయోధుడు, పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను నగరంలోని సిపిఎం కార్యాలయంలో ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు నగర కమిటీ సభ్యులు డి. ఎం.ఓబులేసు తెలిపారు. గురువారం రామకష్ణ నగర్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సుందరయ్య వర్ధంతి పురస్కరించుకుని జెండాలను ఓబులేసు, వెంకటసుబ్బయ్య, శ్రీను, కామేశ్వరమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ సుందరయ్య మరణించి 38 సంవత్సరాలు గడిచిన ఆయన ఆచరించిన సిద్ధాంతం, విలువలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వినోద్ కుమార్, నాగయ్య,రామాంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలి

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలన్నీ చెల్లించి సేవలు కొనసాగేలా చూడాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బకాయిల విడుదల విషయంలో ఏపీ సర్కార్ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో ఈ సేవలు నిలిపి వేస్తున్నట్లు ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటించిందని తెలిపారు. దీంతో ఈనెల 19 నుంచి అన్నీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నెట్వర్క్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిందని పేర్కొన్నారు. అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రభుత్వ బకాయిలు రూ.2 వేల కోట్లకు పైగా ఉన్నట్లు అర్థమవుతుందని తెలిపారు. ఇలాంటి సందర్భంలో ఆరోగ్యశ్రీ సేవలు అందించడం తమ వల్ల కాదని అసోసియేషన్ తేల్చి చెప్పిందని పేర్కొన్నారు.

పనిభారం తగ్గించాలి

కడప అర్బన్ : మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించాలని, ఇబ్బందులు పెడుతున్న సచివాలయ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నగర అధ్యక్షులు సుంకర రవి డిమాండ్ చేశారు. గురువారం కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ ప్రశాంత్ వర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కంపోస్టు వద్ద బార్గెట్, సిసి కెమెరాలు, లైట్లు, తాగునీటి వసతి, మేస్త్రీకి రూము వసతి ఏర్పాటు చేయాలని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇఎస్ఐ, పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి : కలెక్టర్

కడప : ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పక పాటించి 18 ఏళ్ళు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గురువారం విజయవాడ నుంచి పెండింగ్‌లో ఉన్న ఫామ్-6,7,8 క్లైములు, కొత్త రివైజ్డ్ వర్షన్, వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు గంగాధర్ గౌడ్ హాజరయ్యారు.


లే అవుట్లను తనిఖీ చేస్తున్న అనుడా వైస్ చైర్మన్, సిబ్బంది

ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - చాపాడు

నూతనంగా లేఅవుట్లు నిర్మించేవారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అనుడా వైస్ చైర్మన్ ఓబులేష్ నందన్ సూచించారు. గురువారం మండల పరిధిలో అనుమతులు లేకుండా లేఅవుట్లు నిర్మిస్తున్న ప్రాంతాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్లు నిర్మాణం చేపట్టేటప్పుడు ల్యాండ్ కన్వర్షన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. లే అవుట్ల విస్తీర్ణంలో గ్రామ పంచాయతీకి 10 శాతం భూమి రిజిస్టర్ చేయించాలన్నారు. అన్నమయ్య డెవలప్మెంట్ అథారిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అక్రమంగా లేఅవుట్లు నిర్మించే వారిని గుర్తించి నోటీసులు ఇచ్చి నిర్మాణాలు ఆపాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అనుడా ఎపిఒ కృష్ణ సింగ్, సిబ్బంది సరస్వతి, పంచాయతీ కార్యదర్శి రవి, జానకిరామ్ పాల్గొన్నారు.

ధర్నాలను జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఈ నెల19 నుండి 30 వరకు అన్ని ఉమ్మడి జిల్లాల కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆల్ఇండియా దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, వై.చలపతిరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆల్ఇండియా దివ్యాంగుల సేవా సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగుల పెన్షన్-పెంపు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ 30 వరకు అన్ని ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈనెల 20న కడప కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లాలోని దివ్యాంగులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. పూర్తి వైకల్యం కలిగిన వారికి రూ. 10 వేలు, మిగిలిన వారికి రూ.6 వేల పింఛను ఇవ్వాలని కోరారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేయాలన్నారు. ఎస్సి, ఎస్టి వలె వికలాంగ ప్రతిభావంతులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వేసవి విజ్ఞాన శిబిరానికి స్పందన

చాపాడు : గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తుందని గ్రంథాలయ అధికారి శివశంకర్ రెడ్డి సూచించారు. శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి విద్యార్థులు రోజూ తప్పక తరగతులకు హాజరవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు అన్నిరంగాలలో వరుసక్రమంలో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా డ్రాయింగ్, పెయింటింగ్, కథలు, సంగీతం వంటి అంశాలు ఉన్నాయన్నారు. గురువారం ఉపాధ్యాయులు సూర్యలక్ష్మి విద్యార్థులకు నీతి కథలు, పద్యాలు గురించి వివరించారు.

విద్యుత్ లైన్కు మరమ్మతులు

చాపాడు : మండల పరిధిలోని ఖాదరపల్లిలో ప్రజలకు అసౌకర్యంగా ఉన్న విద్యుత్ లైన్లకు గురువారం ట్రాన్స్ కో సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. గ్రామ చావిడి సమీపంలో విద్యుత్ లైన్లు తక్కువ ఎత్తులో ఉండి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయి. పలుమార్లు విద్యుత్ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంతో టిడిపి ఎన్ఆర్ఐ నాయకులు తొట్టి అబ్దుల్ కరీం స్పందనలో సమస్యను విన్నవించారు. దీనితో స్పందించిన విద్యుత్ సిబ్బంది అసౌకర్యంగా ఉన్న విద్యుత్ లైన్లను మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. అబ్దుల్ కరీం, ఎఇ రవిశంకర్ కు, సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

లైసెన్స్ లేకుండా మందులు అమ్మితే కేసులు

ముద్దనూరు : పురుగులు, ఎరువుల మందుల దుకాణదారులు లైసెన్స్ లేకుండా మందులు అమ్మితే కేసు నమోదు చేస్తామని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలూరులో పురుగు మందుల దుకాణాలను గురువారం ఎఒ తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. స్టాక్ బోర్డులో ధరల పట్టికలు రాసి ఉంచాలన్నారు. ఓ ఫామ్లు అప్డేట్ చేసుకోవాలన్నారు. అనుమతి పొందిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణదారులు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీలర్లు వ్యవసాయ శాఖ నియమ నిబంధనలు పాటించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ అనుమతి పొందిన బయో ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు.

ఉచిత కోచింగ్ను సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల టౌన్ : ఉచిత కోచింగ్ను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ కిశోర్ పేర్కొన్నారు. పట్టణంలోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఉపాధ్యాయ బృందం సహకారంతో నిర్వహించిన ఎపిఆర్జెసి ప్రవేశాలకు ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఉచిత విద్య అందించిన ఉపాధ్యాయ బృందాన్ని, సేవా సమితి సభ్యులను సన్మానించారు. ప్రవేశ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంత గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేయడం గొప్ప వరమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థి పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్, నాగార్జున ఎక్సలెంట్ పాఠశాల కరస్పాండెంట్ కుమార్ భాగస్వాములు కావడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని చెప్పారు. ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

ఐసిఎల్లో ప్రమాదవశాత్తు ఉద్యోగి మృతి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలంకూరు ఐసిఎల్ కర్మాగారంలో పనిచేస్తున్న నీలం వెంకటరమణ (56) అనే ఉద్యోగి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతుడు ఐసిఎల్ కర్మాగారంలో మెకానికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విధుల్లో భాగంగా కర్మాగారంలో నిర్వహిస్తున్న వెల్డింగ్ పనులను గురువారం పరిశీలించేందుకు వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడి మృతిచెందారని పేర్కొన్నారు. మృతుడి భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి భార్యతోపాటు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ఎండలు మండిపోతున్న పరిస్థితుల్లో బయట తిరిగే వృద్ధులు వడదెబ్బతగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్వోదయ ఇంగ్లీష్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (సిర్డ్) అధ్యక్షులు సుబ్బారెడ్డి అన్నారు. సిర్డ్ ఆధ్వర్యంలో పట్టణ శివారు ప్రాంతమైన బొల్లవరం, జనతా కాలనీలో భవననిర్మాణ కాలనీలోని బేల్దారి పనిచేసే కార్మికులకు వడదెబ్బపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర ఉష్ణోగ్రత 105.1ఫ్ కంటె ఎక్కువ కలిగి ఉండడం నీరసంగా ఉండి తడబడడం, చర్మంపొడిబారడం, మూత్రం పసుపు రంగులో ఉండి మంటగా రావడం, సొమ్మసిల్లి పోవడం లాంటివి వడదెబ్బ లక్షణాలన్నారు. నీరు తక్కువగా తీసుకోవడం, మత్తుపానీయాలు ఎక్కువగా తీసుకోవడం, ఎండలో ఎక్కువగా తిరగడం లాంటి కారణాలతో వడదెబ్బ తగులుతుందన్నారు. నీరు, ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలన్నారు. వీటి వల్ల శరీరం డీహైడ్రేషన్కు గురికా కుండా చూసుకోవాలన్నారు. మత్తుపదార్థాల వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలన్నారు. వడదెబ్బ సోకిన వ్యక్తిని మొదట చల్లని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లాలన్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలన్నారు. అనంతరం కార్మికులకు గ్లూకోజ్, ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రెబక, రమణమ్మ, చంద్ర ఓబులరెడ్డి పాల్గొన్నారు.

ఎండమోత..ఉక్కపోత

- రోడ్లన్నీ నిర్మానుష్యం
- అల్లాడుతున్న జనం

ప్రజాశక్తి -దువ్వూరు

ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 గంటలకే భానుడు తమ ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఎండ వేడిమి తాళ్లలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొద్ది రోజుల నుంచి ఎండ తీవ్రత అధికం కావడంతో జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఎండ మోత మోగిస్తుండడంతో చల్లదనం కోసం వెంపర్లాడుతున్నారు. బయటకు వస్తే ఎండ మోత, ఇళ్లల్లో ఉంటే ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అత్యంత ప్రమాదకర స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇదే పరిస్థితి కొద్దిరోజులు ఉంటుందని ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం చాలా ఉందని మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు తగ్గించుకోవాలని అత్యవసరమైతే బయటకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు వృద్ధులు బయట తిరగకూడదని వారు సూచిస్తున్నారు. భానుడి



ప్రతాపంతో అల్లాడిపోతున్న ప్రజలకు దువ్వూరు మండల కేంద్రంలో కొందరు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి దప్పిక తీరుస్తున్నారు మూడు రోజుల నుంచి సుమారు 42 డిగ్రీల పైన ఎండ వస్తుందని నిప్పుల కొలిమిని తలపిస్తోందని ప్రజలు వాపోతున్నారు. సూర్యాస్తయం తర్వాత కూడా వేడి తగ్గలేదని రాత్రులు కూడా వేడిగాలు వీస్తూ ఉండడంతో ఆరుబయట , ఇంటి పైన పడుకున్న వేడిగాలులు అధికంగా అవుతున్నాయి. ఉదయం 9 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారు తున్నాయి. మరికొందరైతే ఎండవేడికి తట్టుకోలేక ఎన్ని పనులు ఉన్నా పనులు మానేసుకొని ఇంటికే పరిమితమవుతున్నారు. డాక్టర్ల సూచనల ప్రకారం ఇంటి నుండి బయటకు వస్తే నెత్తిపై టవలు కానీ, గొడుగు కానీ టోపాలు ధరించాలని, వాటర్ బాటిల్ తప్పనిసరిగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలి

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కర్ణాటకలో చేపట్టుతున్న ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం నిలుపుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని, అలాగే సిద్దేశ్వర బ్యారేజీని నిర్మించాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లెలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయడంతో పాటు సిద్దేశ్వర బ్యారేజీని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లుంది ముఖ్యమంత్రి జగన్ వైఖరి అన్నారు. కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న ఎగువ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారి కాబోతుంటే ముఖ్యమంత్రి జగన్ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం శోచనీయమని తెలిపారు. కృష్ణానదిపై సిద్దేశ్వరం బ్యారేజ్ నిర్మాణం రాయలసీమ వాసుల చిరకాల కోరిక అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కల్వకుర్తి - నంద్యాల జాతీయ రహదారిలో భాగంగా నిర్మిస్తున్న సోమశిల-సిద్దేశ్వరం తీగల వంతెన స్థానంలో బ్యారేజ్తో కూడిన బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సంతకాల సేకరణ చేస్తామని తెలిపారు. బ్యారేజ్తో కూడిన వంతెన నిర్మాణం చేపట్టితే అటు రవాణా, సాగునీటికి, తాగునీటికి, జల విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగ పడుతుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర


సంతకాల సేకరణ కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహకారంతో భద్ర నది మీద 29.5 టిఎంసిల సామర్థ్యంతో ఎగువ భద్ర ఎత్తిపోతల పథకాన్ని శర వేగంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎగువ భద్ర ప్రాజెక్టు పూర్తి అయితే దిగువ ప్రాంతమైన రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారు. తుంగభద్ర ఎల్ఎల్సి, హెచ్ఎల్సి, కెసి కెనాల్ ప్రాజెక్టులకు నీరు అందక 8 లక్షల ఎకరాల బీడు భూములుగా మారుతాయాని చెప్పారు. కార్యక్రమంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు సదా ఓబుల్ రెడ్డి, కాంగ్రెసు నాయకులు ఉత్తన్న, అమర్, రామకృష్ణ, సుబ్రమణ్యం, నరసింహారెడ్డి, బద్రి, టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మరియానందరెడ్డి పాల్గొన్నారు.

ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం: ఎమ్మెల్యే


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి వివరించగలుగుతున్నామని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సోమాపురం గ్రామ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని, విద్య, వైద్యం, రైతులు, మహిళలకు అన్ని రకాల పథకాలను అందించగలు గుతున్నామన్నారు. సోమాపురం పంచాయతీ పరిధిలో రూ. 12 కోట్ల సంక్షేమం, అభివృద్ధి పథకాలు ఈ నాలుగేళ్లలో చేపట్టామని తెలిపారు. టిడిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేపట్టారో ప్రజలకు వివరిం చాలన్నారు. ఎన్నికలకు ముందు రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ వంటి పథకాలను ప్రవేశపెట్టి అందరినీ మభ్య పెట్టారన్నారు. ప్రస్తుతం టిడిపి నాయకులు రెండు దఫాలుగా ఎన్నికల్లో ఓడిపోయారని ప్రస్తుతం ఓట్లు వేయాలని అడగడం సిగ్గుచేటున్నారు. చేసిన అభివృద్ధిని చూపి ఓట్లు అడిగితే బాగుంటుందన్నారు. వైసిపి 175 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. టిడిపి రాష్ట్రంలోని అన్ని పార్టీలతో పొత్తుల కోసం ఎదురుచూస్తుందన్నారు. యువగళంలో 4వేల మంది పెయిడ్ వ్యక్తులు వెంట నడుస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. వేసవి సీజన్లో 6వేల ఎకరాల్లో వరి, 4 వేల ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేయడం ఇదే మొదటి సారి అన్నారు. రైతులకు దిగుబడి కూడా ఆశాజనకంగా ఉందని గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పంట పొలాలకు వెళ్లే రహదారులను అభివృద్ధిపరిచేందుకు రూ.2312 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి లక్ష్మయ్య , ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ సుభాని, ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రమ్మ, మండలస్థాయి అధికారులు, వైసిపి నాయకులు రామ్మోహన్రెడ్డి, బాల నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, రామాంజ నేయులరెడ్డి, వినయ్ కుమార్రెడ్డి, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి ,సర్పంచ్ శ్రీనువాసుల రెడ్డి, హజరత్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి, కొండారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, సుబ్బరామిరెడ్డి, దస్తగిరి, ప్రసాద్, రమణయ్య పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

ప్రజాశక్తి- కడప అర్బన్

మండు వేసవిలో ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఎస్పి అన్బురాజన్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో గురువారం ఆయా పోలీస్ అధికారులు ప్రారంభించారు. నిరంతరం మజ్జిగ, శుద్ధి చేసిన చల్లటి మంచి నీరు అందించేలా ఏర్పాట్లు చేసి దాహార్తులకు అందచేశారు. పోలీస్ శాఖ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రజలకు వివిధ రూపాల్లో సేవ చేయడమే తమ లక్ష్యమని పోలీస్ అధికారులు తెలిపారు. నిరంతరం శాంతిభద్రతల పర్యవేక్షణలో బిజీగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎస్పికి కృతజ్ఞతలు తెలిపారు. **ముద్దనూరు :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేసిట్లు ఎస్ఐ చంద్రమోహన్ పేర్కొన్నారు. స్థానిక అప్గ్రేడ్ పోలీస్స్టేషన్ వద్ద ఎస్పి అన్బురాజన్ ఆదేశాల మేరకు గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉండడం వల్ల ప్రజలు, బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. **వల్లూరులో..** మండుతున్న ఎండల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహ నచోదకుల దాహార్తిని తీర్చేంఉదకు చలి వేంద్రం ఏర్పాటు చేశా మని ఎస్ఐ పెద్ద ఓబన్న పేర్కొన్నారు. కడప- తాడిపత్రి జాతీయ రహదారి గణేష్పురం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. వేసవి ముగిసే వరకు చలి వేంద్రాన్ని కొనసా గిస్తామని తెలిపారు. తొలి


ముద్దనూరు : ప్రజలకు నీటిని అందిస్తున్న ఎస్ఐ చంద్రమోహన్

రోజు చలివేం ద్రంలో రస్నా , మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో కానిస్టేబుల్ శ్రీనివాసులు రెడ్డి, నిత్య పూజయ్య స్థానికులు నారాయణరెడ్డి, రమణారెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు. **వేంపల్లె :** దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను పాదచారులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు గురు వారం స్థానిక పోలీస్స్టేషన్ ఆవర ణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ ఎండ తీవ్రత పెరిగి పోతోం దని చెప్పారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు . కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'గంగవరం' జన్మదిన వేడుకలు

ఎర్రగుంట్ల : వైసిపి సీనియర్ నేత (రెబల్) గంగవరం శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఆయన స్నేహితులు, బంధువులు, అభిమానలు ఘనంగా నిర్వహించారు. ఎర్రగుంట్ల లోని ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. అనంతరం కరుణ వృద్ధాశ్రమంలో సందర్భంగా నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరాశ్రయులకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు జడ్జి : కడప వారి కోర్టులో

A.S.No. 6/2022
O.S.No.71/2014
(అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప.)

డా.సాధుచంద్రమౌళి ...అప్పీలెంట్/వాది

V/s

ఎమ్.శివశంకర్రెడ్డి, S/o ఎమ్.లింగారెడ్డి, వయసు సుమారు 51సం॥లు, హిందూ, 101/235-3, స్వామినగర్ ప్రక్కన, బుగ్గరోడ్, విశ్వనాథపురం, కడప నగరం.

...రెస్పాండెంటు/ప్రతివాది

పై అప్పీలులో రెస్పాండెంటుకు పత్రికా ముఖముగా నోటీసు

పై అప్పీలులో అప్పీలెంట్/వాది, మీరు రెస్పాండెంటుగా O.S.No.71/2014, Dt.25.6.2021 డిక్రీ, జడ్జిమెంట్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప వారి డిస్మిసల్ను సెట్-అసైడ్ చేసి పై అప్పీలును అనుమతి(Allow) చేస్తూ ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా పై అప్పీలును సలిపియున్నాడు. సదరు అప్పీలు మీ యొక్క హాజరుగాను 13.06.2023వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 13-06-2023వ తేదీ ఉ.గం॥. 10.30 ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ పై కోర్టు నందు హాజరై మీకు ఏవైనా ఆక్షేపణలు /అభ్యంతరాలు వున్న యెడల కోర్టువారికి తెలుపకోనంతట, పై అప్పీలును మీ పరోక్షముగా తీర్మానించెదరు.

ది:19.05.2023

//రాజశ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్బాబ్జీ,
వకీలు, కడప.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

S.O.P.No. 6/ 2023

కొండమూరి సుబ్రమణ్యం ...పిటీషనర్

V/s

NIL. ...రెస్పాండెంటు

పై S.O.P. లోని పిటీషనర్ను వి.భారతి గారి యొక్క వారసుడుగా సక్సెషన్ సర్టిఫికేట్ జారీ చేయుటలో జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మంది కడప ప్రజలకు తెలియజేయడం ఏమనగా శ్రీమతి వి.భారతి, సాయిపేట, కడప వారు నిస్సంతువు మరియు భర్త ముందే గతించినందున, తన తమ్ముడైన కొండమూరి సుబ్రమణ్యం గారిని, తన వారసుడుగా గుర్తించి, తనయొక్క SB A/c No.32220800 362, SBI, కడప బ్రాంచి నందు శ్రీమతి వి.భారతి పేరనున్న రూ.6లక్షల మొత్తమును పిటీషనర్ తీసుకొనుటకు ఎవ్వరికైనా ఏమైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు మరియు హక్కు సంబంధములు ఉన్న యెడల తగిన ఆధారాలతో 19.6.2023వ తేదీ ఉ.గం.10.30ని॥లకు మీరు ఖుద్దున హాజరై కోర్టు వారికి తెలుపుకోనంతట ఆక్షేపణదారులు లేరని కోర్టువారు నిర్ధారణకు వచ్చెదరు.

ది:19.05.2023.

//రాజశ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్బాబ్జీ,
వకీలు, కడప.


మాట్లాడుతున్న టిడిపి ఎస్సి, ఎస్టి నాయకులు

ఎస్సి, ఎస్టి చట్టాలు నిర్వీర్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎస్సి, ఎస్టి ఓట్లను అడ్డంపెట్టుకుని అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించకుండా వారికోసం ఏర్పాటైన చట్టాలను నిర్వీర్యం చేస్తోందని కడప పార్లమెంటరీ టిడిపి ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మినరసింహ పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలతో స్వర్ణయుగంలా సాగితే, నేడు కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా యివ్వకుండా దళిత ద్రోహానికి పాల్పడుతున్నారని వాపోయారు. పైగా దళిత శాసనసభ్యులను, మంత్రులనూ ప్యాలెస్ గేటు బయటే నిలబెట్టి అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరులో దళిత యువతులు రమ్య,స్నేహలత ,పులివెందులలో నాగమ్మ, మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్, ఇసుక అక్రమాలపై పోరాడినందుకు వరప్రసాద్, మాస్క్ వేసుకోలేదని కిరణ్, అవినీతిని ప్రశ్నించినందుకు డాక్టర్ అనితారాణి, జె-బ్రాండ్ లిక్కర్ గురించి మాట్లాడినందుకు ఒమ్ ప్రతాప్లను అతి కిరాతకంగా హత్యలు, అత్యాచారాలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను దారుణంగా చంపి డోర్ డెలివరి చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు పాలభిషేకాలు చేసి ఊరేగించడం, దారుణమన్నారు. అడిగిన దళితుల భూములు లాక్కోవడమేగాక రివర్సులో మనపైనే ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు పెడుతూ దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని చెప్పారు. మాటతప్పి మడమతిప్పిన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు దళితులంతా ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.హనుమంతునాయక్, కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మలిగేలి మల్లికార్జున, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, ఎస్సీ నాయకులు జి.విమల్ కుమార్, పల్లె మెషెక్, ఎం.వి. సురేష్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వడుగులు

ప్రజాశక్తి,-ఎర్రగుంట్ల

పట్టణంలోని దొండపాడు రోడ్డులో మసీదులో నూర్బాష సోదరులకు మస్జిద్ యే హిదాయ కమిటీ, దాతల సహకారంతో ఈనెల 19 నుంచి 25 వరకు ఉదయం 8 గంటల నుంచి ఉచిత వడుగులు చేయనున్నట్లు కమిటీ అధ్యక్షులు కమాల్బాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9866454167, 9885098827లలో సంప్రదించాలన్నారు.

ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి

పులివెందుల రూరల్ : ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను పాటించాలని పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. అతివేగంతో వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడూ ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సి వెంకటేశులు, ఎస్ఐ హాజీవలి పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి : రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలం కర్కటవేముల గ్రామ శ్మశాన వాటిక అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సి కాలనీ ప్రాంతవాసులు తమ కాలనీకి శ్మశానం లేని కారణంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, వెంటనే మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ శ్మశాన వాటికకు అవసరమైన భూమిని రూ.2.50 లక్షలతో కొనుగోలు చేయించామని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, కాలువలు, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం, శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకుముందు గంగజాతర సందర్భంగా గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు తెలుపగా ఆయన వెంటనే అధికారులతో సంప్రదించి రోడ్డును వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు యలవలి నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, రాజారెడ్డి అర్కటవేముల వైసిపి ఇన్ఛార్జి రమణారెడ్డి, రాజుపాలెం మండల ఇన్ఛార్జి గుద్దేటి రాజారాం రెడ్డి, గోపల్లె గ్రామ సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్ రెడ్డి, అర్కట వేముల వైఎస్ఆర్సిపి నాయకులు రాజుపాలెం మండల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే స్పందన

ప్రజాశక్తి - చాపాడు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సచివాలయాలలో ప్రతి సోమ, గురువారాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి సురేష్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని వెదురూరు సచివాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి ఆయా శాఖ అధికారులతో చర్చించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఇఒ పిఆర్డి రాధా కృష్ణ వేణి, ఎపిఎం వెంకటరమణ, ఉపాధి ఎపిఒ పద్మారాణి, హౌసింగ్ ఎఇ మహబూబ్ బాషా, పశువైద్య అధికారి విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ సచివాలయం, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.3086 OF 2020

Between:
Union Bank of India,
(erstwhile Andhra Bank merged in UBI)
Credit Card Division, Koti, Hyderabad,
represented by the Senior Manager (Law)
Plaintiff

AND

Sri Rajasekhar Jinka,
S/o. Sri J.P.Ramsubbanna, aged about 44 years, Occ: Assist Manager, Accounts in SBI, R/o.H.No.8-44, Sreeragapet, Proddatur, Cadapa District, Andhra Pradesh-516360
...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,62,108-34Ps (Rupees Two lakhs sixty two thousand one hundred and eight and paise thirty four only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 29-06-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036